# ప్రజాశక్తి

గురువారం 20 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

## చెత్త పన్నూ నొక్కేస్తున్నారు.!

- చీరాల పురపాలక సంఘంలో దారితప్పిన పన్ను వసూళ్లు
- రూ.లక్షల్లో గోల్‌మాల్..
- చోద్యం చూస్తున్న పురపాలకులు
- రెండేళ్లుగా కొనసాగుతున్న నొక్కుడు

మెయిన్ 8లో

## అందరి ఆమోదంతో సమస్య పరిష్కారం

రాష్ట్ర మంత్రి సురేష్

6లో

బహిరంగ సభకు హాజరైన జనం

## అధికారంలోకి రాగానే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తా..

'గిద్దలూరు' బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

మెయిన్ 8లో



మాట్లాడుతున్న చంద్రబాబు

# ఆ కారు.. ఈ కారు ఒక్కటే

- టోల్ ప్లాజా వద్ద మిస్సయినకారు అద్దంకి సమీపంలో లభ్యం
- కారులో 150 కిలోల గంజాయి

**ప్రజాశక్తి-మార్టూరు రూరల్ / అద్దంకి**

పోలీసు అధికారుల కళ్లుగప్పి గత ఆదివారం బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద పరారయిన కారును బుధవారం బొమ్మనంపాడు వద్ద అద్దంకి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న సుమారు 150 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. గత ఆదివారం మార్టూరు సీఐ షేక్ థెరిసా ఫిరోజ్ తమ సిబ్బందితో బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారు ఆపకుండా అతి వేగంగా దూసుకెళ్లడం, మరుసటి రోజు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ టోల్‌ప్లాజా వద్ద జరిగిన ఘటన గురించి ఆరా తీయటం తెలిసిందే. ఈ క్రమంలో సదరు గంజాయిని కారులో అక్రమంగా తరలిస్తున్న దుండగులు కారును అద్దంకి సమీపంలోని బొమ్మనంపాడు వద్ద వదిలేసి ఉడాయించారు. గత కొద్ది రోజులుగా అక్కడ అనుమానాస్పదంగా ఉన్న కారు గురించి స్థానికులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో అద్దంకి పోలీసులు ఆ కారుని పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై సీఐ ఫిరోజ్‌ను సంప్రదించగా ఆదివారం తమ నుంచి తప్పించుకెళ్లిన వాహనం, అద్దంకి పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్న కారు ఒకటే అని ధ్రువీకరించారు. ఘటన జరిగిన వెంటనే సదరు వాహనం కోసం జాతీయ రహదారిపై గల అన్ని టోల్‌ప్లాజాల వద్ద పరిశీలించగా ఎక్కడా కారు వివరాలు లభ్యం కాలేదన్నారు. మార్టూరు పరిసర ప్రాంతాలలోనే ఆ వాహనం ఉండి ఉండవచ్చని పరిసర ప్రాంతాలలో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. అయితే పోలీసుల తనిఖీలకు భయపడిన గంజాయి అక్రమ రవాణా నిందితులు గంజాయితో ఉన్న కారును బొమ్మనంపాడు వద్ద వదిలేసి పారిపోయారని సీఐ ఫిరోజ్ తెలిపారు.

కారును పరిశీలిస్తున్న పోలీసులు

ఇంటింటి సర్వేను తనిఖీచేస్తున్న డిఎంహెచ్ఒ రాజ్యలక్ష్మి

## న్యూట్రీషియన్ మెజర్‌మెంట్ సర్వే తనిఖీ

**ప్రజాశక్తి-పొదిలి**

ప్రతి కుటుంబం మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరుగుతున్న డైట్ న్యూట్రిషన్ మెజర్‌మెంట్ సర్వేను ఆమె సందర్శించారు. సర్వే తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఒక కుటుంబం, వ్యక్తిగతంగా నిద్రలేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ఏమేమి ఆహారం తిన్నారు అని అడిగి వివరాలు రాసుకొని, వాటికి న్యూట్రిషన్ వ్యాల్యూస్ (క్యాలరిస్, ప్రోటీన్స్, ఐరన్, క్యాల్షియం) లెక్కించి రిపోర్టులను అందించాలన్నారు. ఇలా 14 రోజులు వరుసగా సర్వే చేసి వాటి సరాసరి రోజు వారీగా ఎంత ఆహారం తీసుకోవాలి, ఎంత తీసుకుంటున్నారు, తక్కువ తీసుకొనే వారికి అందుబాటులో ఉండే న్యూట్రిషన్ ఫుడ్ ఏమి తీసుకోవాలో సూచిస్తామన్నారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. అక్కడ ఏఎన్ఎం గర్భిణులకు, బాలింతలకు ఇవ్వాల్సిన ఐరన్ మాత్రలు, పిల్లలకు ఐరన్ సిరప్ స్టాక్ తగినంత అంగన్‌వాడీ సెంటర్‌లో పెట్టరా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు, బాలింతలకు ఇచ్చే మెనూ చెక్ చేశారు. ఈ వివరాలు అన్ని యాప్‌లో అన్ని అప్లోడ్ చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుగుణ కుమార్, పిహెచ్ఎన్ నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎం కుమారి, ఆశ నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, డిఎంహెచ్ఓ సీసీ కిరణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పర్యవేక్షణ

**ప్రజాశక్తి-పొదిలి**

రంజాన్ పండుగ సందర్భంగా పొదిలి పట్టణంలోని ముస్లిం ఈద్గా, శ్మశానంలో అభివృద్ధి పనులను మేజర్ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానీ బుధవారం పర్యవేక్షించారు. ఈద్గాతో పాటు శ్మశానంలో రోడ్డుకు ఇరువైపున ఉన్న చిల్ల చెట్లను, గడ్డిని నగర పంచాయతీ కార్మికుల చేత దగ్గర ఉండి శుభ్రం చేయించారు. రంజాన్ పండుగ రోజున పట్టణంలో ముస్లిములందరూ శ్మశానం వద్దకు చేరి ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆనవాయితీ అయినందున ప్రార్థన చేసుకోవడానికి అన్ని విధాలుగా సౌకర్యంవంతంగా ఉండేటట్లు జిలానిబాషా ఈద్గా ప్రాంగణాన్ని తీర్చిదిద్దుతున్నారు. ముస్లిం శ్మశాన వాటిక, ఈద్గా ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తున్న మాజీ ఉపసర్పంచ్ జిలాని బాషాను స్థానిక ముస్లిం వర్గీయులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## ప్రమాదవశాత్తూ యువకుడు మృతి

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

నాడు-నేడు పనుల్లో భాగంగా వీరభద్రాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మాణ పనులు చేస్తున్న బేల్దారి కూలీ మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. వీరభద్రాపురానికి చెందిన సుంకరి ఏడుకొండలు(34) కొన్నాళ్లుగా జడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేస్తున్నాడు. దీంట్లో భాగంగా నిర్మాణంలోని పాఠశాల భవనం ఎక్కి కింద నుంచి పైకి ఇసుకను తీసుకెళ్లేందుకు ఇనుప క్రేన్‌ను భవనంపై ఏర్పాటు చేస్తున్నాడు. ఈ క్రమంలో క్రేన్ కిందపడుతుండగా దాన్ని పట్టుకోబోయి అదుపు తప్పి కిందపడ్డాడు. పైనున్న క్రేన్ ఏడుకొండలుపై పడడంతో తలకు, ఎడమ చేతికి బలమైన గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుడిని అక్కడున్న ఉపాధ్యాయులు, సభ్యులు వైపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనంలో మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏడుకొండలు (ఫైల్)

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాశక్తి-దరిశి**

మండలంలోని తూర్పువీరాయపాలెం గ్రామానికి చెందిన ముప్పరాజు గిరి(37) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ముప్పరాజు గిరి మద్యానికి బానిసై తల్లిదండ్రులు, భార్య, పిల్లలను పట్టించుకోకుండా తిరుగుతూ ఆస్తి పంపకం చేయమని కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతూ ఉండగా వారు ఆస్తి పంపకం చేయకపోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

## డిగ్రీ ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత

**ప్రజాశక్తి-చీరాల**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ థర్డ్ సెమ్ పరీక్ష ఫలితాలలో పట్టణంలోని స్థానిక విద్యా డిగ్రీ కళాశాల విద్యార్థులు 90 శాతంకు పైగా ఉత్తీర్ణత సాధించటం తమకు గర్వకారణమని ఆ కళాశాల చైర్మన్ ఎన్ ప్రకాశరావు అన్నారు. బుధవారం విడుదలైన యూనివర్సిటీ డిగ్రీ థర్డ్ సెమ్‌లో తమ విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత పట్ల ఆయన విద్యార్థులను అభినందిస్తూ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎన్ఎస్ఎస్ విద్యా డిగ్రీ కళాశాల విద్యార్థులు వర్సిటీలో డిగ్రీ థర్డ్ సేమ్ ఫిబ్రవరి 2023 పరీక్ష ఫలితాలలో 90 శాతం ఉత్తీర్ణత సాధించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎన్ ప్రకాశరావు, ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి తదితరులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ వాడితే అనర్థాలు

**ప్రజాశక్తి-దరిశి**

ప్లాస్టిక్ వాడితే అనర్థాలకు దారి తీస్తుందని తాళ్లూరు మండలం వెలుగువారిపాలెం సర్పంచ్ ముచ్చుమారి కోటేశ్వరమ్మ బ్రహ్మారెడ్డి తెలిపారు. వెలుగువారిపాలెం శివాలయంలో బుధవారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ కోటేశ్వరమ్మ బ్రహ్మారెడ్డి అధ్యక్షతన ప్రజలకు ప్లాస్టిక్ వాడితే తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I NEERUKONDA SAMSON S/o. VENKATESWARLU. Residing at PullaReddy Palem Colony, Alakurapadu village and post, Tangutur mandalam, Prkasam (DT), have Changed my name from (Old Name) **NEERUKONDA SAMSAN** to (New Name) **NEERUKONDA SAMSON** S/o.Venkateswarlu Hence Forth my name is **NEERUKONDA SAMSON** S/o.Venkateswarlu For All Practical Purposes

## 'గడప గడపకూ'లో ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-కొనకనమిట్ల**

మండలంలోని కాట్రగుంట, ఎస్సీ, బిసి కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిం చారు. ముందుగా శాసనసభ్యులకు మహిళలు ఘనహారతులు పట్టి స్వాగతం పలికారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనువాసులురెడ్డి, జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపిపి మురళీకృష్ణ, మండలం కన్వీనర్ శంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గొంగటి జెనిప్పా, మాజీ వైస్ ఎంపిపి ఉన్నం శ్రీనువాసులు, యూత్ అధ్యక్షుడు సైకం రమణారెడ్డి, శ్రీనువాసులురెడ్డి, కల్లం దిబ్బరెడ్డి, పెండెం చిన్నబాలఈశ్వరిరెడ్డి, మల్లికార్జున, ఫిరోజ్, మండల ఎస్సీ సెల్ నాయకులు బూదాల థామస్, ఎల్ఐసి వెంకటేశ్వరరెడ్డి, పెండెం చెన్నయ్య, జె ఇజ్రాయేలు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో మాట్లాడుతున్న రైతులు

**In the Court of the Hon'ble VII Addl. District cum Family Court, Eluru**
**I.A. No. 302/22** in
**I.A. No. 738/17** in
**M.V.O.P. No. 827/2010**

పై నంబరు పిటీషనులో R1 అయిన Sri Pullamsetty Siva Prasad, S/o. Krishna Murthy, R/o. Near KP Bus Stand, Sivalayam Center, Vongolu, Prakasam District అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 21-04-2023 వాయిదా అయి వున్నది.** సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.00 గం॥లకు** వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు తీర్మానించెదరు.

*(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)*

**E.SRINIVASA BABU**
Advocate, Eluru
Ph: 08812-239498

ఏలూరు
ది.19-4-2023

**In the Court of the Hon'ble VII Addl. District cum Family Court, Eluru**
**I.A. No. 301/22** in
**I.A. No. 737/17** in
**M.V.O.P. No. 827/2010**

పై నంబరు పిటీషనులో R1 అయిన Sri Pullamsetty Siva Prasad, S/o. Krishna Murthy, R/o. Near KP Bus Stand, Sivalayam Center, Vongolu, Prakasam District అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 21-04-2023 వాయిదా అయి వున్నది.** సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.00 గం॥లకు** వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమందు తీర్మానించెదరు.

*(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)*

**E.SRINIVASA BABU**
Advocate, Eluru
Ph: 08812-239498

ఏలూరు
ది.19-4-2023

**దావా సమను**
**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: మార్కాపురం**
**ఓ.ఎస్.నెం: 399/2021**

పగడాల వెంకటనారాయణ ..... వాది
వర్సెస్
కర్లకుంట తిరుపతయ్య ..... ప్రతివాది

**టు,**
కర్లకుంట తిరుపతయ్య, తండ్రి: సుబ్బయ్య
డోర్ నెం: 10-8924, మీనా మసీదు దగ్గర,
నాగులవరం రోడ్డు, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరులోని వాది ప్రో నోటు బాకీ రాబట్టుకొనుటకు పై నెంబరు దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ: 03-05-2023న వాయిదా వేసియున్నారు. కనుక ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ జేయవలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

ఇట్లు
**వేముల క్రిష్ణారావు**
వాది తరపు న్యాయవాది
మార్కాపురం.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

## ట్రాఫిక్‌కు అంతరాయం

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

పెద్దారవీడులో తాగునీటి సమస్య తీవ్రమైంది. వేసవి కావడంతో ప్రజలు నీటి కష్టాలు తప్పడం లేదు. దీంతో ఆగ్రహించిన మహిళలు నీటి కోసం బుధవారం రోడ్డెక్కారు. ఫలితంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గ్రామంలోని మోటార్లు ఒట్టిపోయాయి. చెరువులో బోర్లు ఏర్పాటు వాటి ద్వారా ట్యాంకర్లకు నింపి ప్రజలు నీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసే వారికి బిల్లులు రాకపోవడంతో యజమానులు నీటిని తోలడం మానుకున్నారు. చెరువులో వేసిన బోర్ల ద్వారా వచ్చే నీటి అధికారులు ఓవర్ హెడ్‌ట్యాంకులకు కనెక్షన్ ఇచ్చారు.

ధర్నా నిర్వహిస్తున్న మహిళలు

వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటడంతో బోరులో నీటిమట్టం తగ్గింది. ఈ క్రమంలో గ్రామాన్ని మూడు భాగాలుగా విభజించి పడమటిపల్లి, తూర్పుపల్లి, ఎస్‌సిపాలెంకు నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండడంతో మూడు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ నీరు ప్రజలకు సరిపోవడం లేదు. దీంతో ఆగ్రహించిన మహిళలు నీటి కోసం రోడ్డుపై ధర్నా చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి సురందర్ గ్రామస్తులతో మాట్లాడుతూ నీటి సమస్యను మంత్రి సురేష్ దృష్టికి తీసుకెళ్ళామని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో మహిళలు శాంతించి ఆందోళనను విరమించారు.

# కర్రతో బాదితే గానీ మారరు..!

## - సచివాలయం సిబ్బందిపై మేయర్ అనుచిత వ్యాఖ్యలు

**ఒంగోలు సబర్బన్ :** 'ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకు రమ్మని చెబుతున్నా...మీరు వినడం లేదు..కర్ర తీసుకొని బాదితే గానీ మీరు మారరు' అని నగరంలోని 18వ డివిజన్ వెంగముక్కపాలెం సచివాలయం సిబ్బందిపై మేయర్ గంగాడ సుజాత అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆడివిజన్‌లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు, చేపట్టాల్సిన రోడ్లు, కాల్వల నిర్మాణం, వీధిలైట్లు ఏర్పాటు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి బుధవారం సమీ క్షించారు. ఈ సందర్భంగా మేయర్ సచివాలయం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు సక్రమంగా లేవని,. బాధ్యత రాహిత్యంగా ఉన్నారు 'నేను తలచకుంటే మిమ్మల్ని

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మేయర్

అందరిని సస్పెండ్ చేస్తా..పారిశుధ్య సంబంధిత సమస్యలు ఉంటే గ్రూపులో పోస్టు చేయండి...నేను చూస్తాను.. ఈవిషయం గురించి పదే పదే చెప్పినా మీరెందుకు పట్టించుకోవడం లేదు' అని కమిషనర్ వెంకటేశ్వరరావు కూడా సచివాలయం సిబ్బందిపై రుసరుస లాడారు. ఓవైపు మేయర్..మరో వైపు కమిషనర్ సమీక్ష పేరు మీద సచివాలయం సిబ్బందిపై ధ్వజమెత్తడంతో ఏం సమాధానం చెప్పాలో అర్థంకాక వారు తెల్లమొఖాలు వేసుకొని కూర్చున్నారు. సమీక్ష పేరుతో సచివాలయ సిబ్బందిని సమావేశ పరిచివారిని కర్రలతో బాదాలి...తోలు కరగదీయాలి ..అని మేయర్ వ్యాఖ్యానించడం చూసిన పలువురు ఇదెక్కడి చోద్యం అంటూ ముక్కున వేలేసు కున్నారు. నిజంగా సచివాలయం సిబ్బంది పనితీరు బాగలేక పోతే..వారికి మెమో ఇవ్వవచ్చు. చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు.. కర్రలతొ కొట్టాలి..తోలు కరగ దీయాలి..అని మేయర్ వ్యాఖ్యా నించడం ఏంటని పలువురు చర్చించుకున్నారు. ఇంతకు సచివాలయం సిబ్బంది చేసిన తప్పేంటని ఆరా తీయగా.. ఓ చోట డ్రెయినేజీ పారుదల నిలిచిపోయింది. ఆ విషయాన్ని మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకుపోలేదు.. ఈవిషయాన్ని తాము శానిటేషన్ సూపర్ వైజర్ దృష్టికి తీసుకువెళ్లామని, వారు పట్టించుకోలేదని సచివాలయ సిబ్బంది చెబు తున్నా..మేయర్, కమిషనర్ వినకుండా వారిపై పరుస పదజాలంతో దాడి చేయడం గమనార్హం.

# నిధుల కొరతే అభివృద్ధికి ఆటంకం

**ప్రజాశక్తి-జరుగుమల్లి**

పలువురు రాజకీయ ప్రముఖులు ప్రజాప్రతినిధులకు పుట్టినిల్లు అయిన 'కామేపల్లి' గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధుల కొరత ఆటంకంగా మారింది. జరుగుమల్లి మండలం పాలేరు నదీతీరాన 3,558 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 900 కుటుంబాలు, 3700 జనాభా కలిగిన కామేపల్లి కుగ్రామం. అయినప్పటికీ ఈ గ్రామానికి రాజకీయ ప్రాధాన్యత సంతరిం చుకుంది. ప్రముఖ సీనియర్ రాజకీయవేత్త మాజీ ఎమ్మెల్యే చాగంటి రోశయ్య ఈ గ్రామానికి చెందినవారే. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన గంటా శ్రీనివాసరావు కూడా ఈ గ్రామవాసే. కామేపల్లి మైనర్ పంచాయతీ అయినప్పటికీ పట్టణ స్థాయి హంగులు కల్పించడంలో అవసరమైన నిధులను సమకూర్చడంలో వీరి పాత్ర ప్రముఖంగా ఉంది. పంచాయతీ సమితి వ్యవస్థ కొనసాగిన కాలంలోనే 1965లో ప్రజల అవసరాల కనుగుణంగా ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో గ్రామానికి చెందిన చాగంటి పెదకొండపనాయుడు జాపకార్థం ఆయన మనుమడు కొండయ్య ఆసుపత్రికి కావాల్సిన స్థలాన్ని ఉచితం ఇచ్చారు. వ్యవసాయాధారిత గ్రామమైనందున రైతాంగ ప్రయోజనం కోసం సామాజిక భవనం ఏర్పాటు చేశారు. ఎత్తిపోతలపథకం, సాగునీటి చెరువు లాంటి వనరులు కల్పించారు. తెలుగుగ్రామీణ క్రాంతి పథం క్రింద 1988లో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం, పశువైద్యశాల

మనీషాబాషా, గ్రామ సర్పంచి

లాంటి సదుపాయాలు కల్పించారు. ఉన్నతపాఠశాల, బ్యాంకు, పంచా యతీ కార్యాలయం లాంటి సదుపాయాలు కల్పించారు. ఈ భవనాలకు అవసరమైన స్థలాలను గ్రామస్తులు ఉచితంగా అందించారు. గ్రామాభివృద్ధిలో గతంలో సర్పంచిగా వ్యవహరించిన ఏలూరు రాంబాబు, ప్రస్తుతం సర్పంచిగా పని చేస్తున్న షేక్ మనీషా బాషా కుటుంబం కీలక భూమిక పోషించారు. గ్రామానికి అవసరమైన మౌళిక వనరులను సమకూర్చడంలో వారు తమ సొంత నిధులను వెచ్చించిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. పట్టణస్థాయి హంగులు కల్పించడం లో వీరి పాత్ర ప్రముఖంగా ఉంది. ప్రధానంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, నూతన వైద్యశాల, సిమెంటు రోడ్డు, పంచాయతీ కార్యాలయ నూతన భవనం తాగునీటి సౌకర్యం లాంటి సొబగులు తీర్చిదిద్దారు. నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన అనంతరం నిధుల కొరత తీవ్రంగా ఉంది. కోవిడ్ తొలి, మలి దశల్లో గ్రామంలో నిరంతరం శానిటేషన్, ప్రజలు కౌవిడ్ బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రజలకు నిత్యావసరాలు అందించటంలో సర్పంచి మనీషా బాషా, మాజీ సర్పంచి రాంబాబు, స్థానికులు ముందున్నారు. కోవిడ్ అనంతర పరిస్థితులను అధిగ మించడానికి ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, అవసరమైన చోట కాలువల నిర్మాణం, విద్యుత్ తాగునీటి సదుపాయాలకు మౌళిక వనరులను

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంఘ నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులు, ఎసిడిపి గ్రాంటు ఉపయోగపడేవి. నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన అనంతరం ఆ నిధులను ప్రభుత్వం నేరుగా ఇతర అవసరాలకు మళ్లించింది. దీంతో పెండింగ్ పనుల నిర్వాహణకు ఆటంకంగా మారింది. పంచాయతీకి లభించే సాధారణ నిధులు పంచాయతీ నిర్వణకే బొటాబొటీగా సరిపోతున్నాయి. గతంలో మాదిరి పంచా యతీలకు దామాషా ప్రకారం కేటాయించిన ఆర్థిక సంఘ నిధులతో పాటు ప్రత్యేక నిధులు కేటాయిస్తే పంచాయతీల అభివద్ధికి దోహదపడుతుందని సర్పంచి మనీషాబాషా అభిప్రాయం వెలిబుచ్చారు. ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించిన నిధులను తిరిగి గ్రామ పంచాయతీలకు అందించడం ద్వారా గ్రామాలు అభివద్ధి చెందుతాయని సర్పంచి పేర్కొన్నారు.

నీటి తోట్టిలో పడి మృతిచెందిన చిన్నారి

## నీటితొట్టిలో పడి చిన్నారి మృతి

**ప్రజాశక్తి-కురిచేడు**

నీటితొట్టితో పడి ఓ చిన్నారి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని బోధనంపాడులో బుధవారం చోటు చేసు కుంది. స్థానికుల కథనం ప్రకారం... జయశ్రీ (2)అనే చిన్నారి ఆడుకుంటూప్రమాద వశాత్తు నీటి తొట్టిలోపడి ఊపిరి ఆడక మృతిచెందింది. అల్లారు ముద్దుగా పెంచు కుంటున్న జయశ్రీ మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

బావిలో పడి మృతి చెందిన పూజిత

## ప్రమాదవశాత్తూ బావిలో పడి బాలిక మృతి

**దర్శి :** రిక్షా తొక్కుతూ ప్రమాద వశాత్తు బావిలో పడిన ఘటనలో ఓ బాలిక మృతిచెందింది. ఈ ఘటన మండల పరిధిలోని బొట్లపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి కాట్రాజు పూజిత(13) జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. సరదాగా రిక్షా తొక్కుతుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందింది. మృతురాలి తండ్రి సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహిళాభివృద్ధికి పెద్దపీట

**యర్రగొండపాలెం :** రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. స్థానిక స్త్రీ శక్తీ భవన్‌లో మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నవరత్నాల్లో సైతం మహిళలకే ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం అమానుగుడిపాడులోని ఎపిజిబి బ్రాంచి నుంచి ఐదు యూనిట్లు, యర్రగొండపాలెం బ్రాంచి నుంచి ఐదు యూనిట్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబులరెడ్డి, ఏరియా కోర్డినేటర్ కుందురు లక్ష్మిరెడ్డి స్త్రీ నిధి మేనేజర్ నరేంద్ర, ఎపిఎం మూల వెంకిరెడ్డి పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలపై సమీక్ష

**టంగుటూరు :** జగనన్న కాలనీ లే అవుట్ల లోని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పేరయ్య సిబ్బందిని ఆదేశించారు. ఆలకూరపాడు రోడ్డు, వెంకటాయపాలెంలోని జగనన్న లే అవుట్లను బుధవారం పరిశీలించారు. ఎక్కువ మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోవడానికి గల కారణాలను ఆయన స్థానిక ఎఇని అడిగి తెలు సుకున్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ పఠాన్ రియాజ్ , వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి కోసం మహిళల రాస్తారోకో

పది రోజులుగా వేధిస్తున్న సమస్య

**ప్రజాశక్తి-పొదిలి**

గత పది రోజులుగా తాగునీరు లేక అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారు లేరని స్థానిక టైలర్స్ కాలనీ వాసులు బుధవారం తమ నిరసన తెలుపుతూ రోడ్డుపైకి వచ్చారు. తమ కాలనీలో కుళాయిలు సరిగా లేవని మంచినీటి కోసం బయటి ప్రాంతంలోని ఇతర కుళాయిల వద్దకు వెళుతున్నామన్నారు. అక్కడ కూడా సరిగా నీరు రాకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడిందని మహిళలు పొదిలి-ఒంగోలు రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించారు. దీంతో రహదారిపై ఇరువైపులా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వేసవి నీటి ఎద్దడి పెరగడంతో తమ కాలనీ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే సాగర్ నీరు కూడా రాక 10 రోజులైందన్నారు. దీనికితోడు వాడుక నీరు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నామని మహిళలు మీడియాతో మొరపెట్టుకున్నారు. నగర పంచాయతీ అధికారులు వాడుక నీటి కోసం ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని కాలనీవాసులతో మాట్లాడారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ సురేంద్ర అక్కడికి చేరుకుని కాలనీవాసులకు సర్దిచెప్పారు. సాంకేతిక కారణాలతో నీటి ఎద్దడి సమస్య ఏర్పడిందని, త్వరలో శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు రాస్తారోకో విరమించారు.

నీటి కోసం రహదారిపై ధర్నా చేస్తున్న టైలర్స్ కాలనీ ప్రజలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థిని చైతన్య

## 'సేంద్రీయ పద్ధతి'పై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-అద్దంకి:** రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలను సాగుచేస్తే మంచి దిగుబడులతోపాటు ఆర్థిక లాభం చేకూరుతుందని ఒడిశాలోని పర్లాకిమిడికి చెందిన సెంచూరియన్ యూనివర్సిటీ విద్యార్థిని తాటి చైతన్య తెలిపారు. రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు చేకూరే విధంగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసినట్లయితే మంచి దిగుబడితోపాటు మేలురకమైన పంట నాణ్యత ఉంటుందని అన్నారు. రసాయనిక ఎరువులు వాడడం కన్నా సహజసిద్ధమైన సేంద్రియ పద్ధతిలో పంట సాగు చేసినట్లయితే నాణ్యమైన పంట చేతికి అందుతుందని తెలిపారు. జీవామృతం తయారుచేసి పంటలకు పిచికారీ చేయాలన్నారు. రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించాలన్నారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

## 'మౌంట్ ఫోర్ట్' విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-రేపల్లె:** ఫిబ్రవరి నెలలో జరిగిన అమరావతి నేషనల్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో మౌంట్ ఫోర్ట్ స్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభను కనబరిచారని ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో గణితం విభాగంలో రెండో తరగతికి చెందిన షేక్ అసియా సుల్తానా మొదటి బహుమతి, అబ్దుల్ నవాజ్ రెండో బహుమతి, సైన్స్ విభాగంలో ఎన్ హీరాలోయిస్ మొదటి బహుమతి సాధించారు. ఈ విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్, నగదు బహుమతి అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించి జాతీయ స్థాయిలో గెలుపొందటానికి కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్‌కు గురుదేవోభవ జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఒలింపియాడ్ వ్యవస్థాపకులు డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే స్మారక అవార్డు పట్ల హర్షం

**ప్రజాశక్తి-చెరుకుపల్లి**

మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత సాఫల్య టీచర్ అవార్డును మండల పరిధిలోని ఆరేపల్లి ఎంపీ యూపీ పాఠశాల ఉపాధ్యాయులు మరదప కోటేశ్వరరావు అందుకున్నారు. పూలే జయంతి సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి బి చంద్రకుమార్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మండల ఉపాధ్యాయ నాయకులు పలువురు కోటేశ్వరావును అభినందించారు. ఎంఈఓ టి నవీన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథం, నాయకులు కాటూరి నాగేశ్వరరావు, బి సాంబయ్య నాయక్ తదితరులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న కోటేశ్వరరావు

## ఓఆర్ఎస్‌తో డీహైడ్రేషన్ నివారణ

**ప్రజాశక్తి-అద్దంకి**

పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగితే డీహైడ్రేషన్ బారి నుంచి రక్షించబడతారని వైద్యులు ఎన్ జయచంద్రరావు అన్నారు. మండలంలోని కొత్తరెడ్డిపాలెంలో గ్రామ ప్రజలను, వృద్ధులను, మహిళలను సమావేశపరిచి ఇంటిలోనే ఓఆర్ఎస్ ద్రావణం తయారుచేసుకుని తాగే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు డీహైడ్రేషన్‌తో ఉంటే షాక్ తగలడం, కోమాలో ఉండడం, కిడ్నీలు ఫెయిల్ కావడం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకూడదన్నారు. ఆల్కహాల్ సేవించవద్దన్నారు. శరీరంలో నీటి శాతం తగినంతలేకపోతే సమస్యలు వస్తాయన్నారు. ఓఆర్ఎస్ ద్రావణం మానవునికి ఆరోగ్య సంజీవిని వంటిదన్నారు. బిపి ఎక్కువగా ఉన్నవారు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఈ ద్రావణాన్ని తాగకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు ఆరోగ్య పర్యవేక్షకురాలు డి సంపత్ కుమారి, డి నాగమోహన్‌రావు, ఆరోగ్య కార్యకర్త ఎన్ ఏసమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ద్రావణం గురించి తెలియజేస్తున్న వైద్యులు జయచంద్రరావు

## అబ్రార్ మరణం బాధాకరం: నరేంద్రవర్మ

**ప్రజాశక్తి బాపట్ల**

బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్రార్ మరణం బాధాకరమని బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం అబ్రార్ అంతిమ యాత్రలో నరేంద్రవర్మ పాల్గొన్నారు. జనజా మోసి కడసారి వీడ్కోలు పలికారు. తెలుగుదేశం పార్టీ ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని అన్నారు. అబ్రార్ లేని లోటు పార్టీకి తీర్చలేనిదన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని నరేంద్రవర్మ భరోసానిచ్చారు. అంతిమయాత్రలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

జనాజా మోస్తున్న నరేంద్రవర్మ

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బలరాం

**ప్రజాశక్తి-చీరాల**

పట్టణంలోని పలు వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బలరామకృష్ణ మూర్తి బుధవారం మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డితో కలిసి పరిశీలించారు. ముందుగా 31వ వార్డులో నూతనంగా నిర్మిస్తు న్న శ్మశాన వాటికను ఆయన పరిశీలించారు. నిర్మాణ విషయంలో నాణ్యతను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని 29వ వార్డులో ఇటీవల నిర్మించిన సిమెంటు రోడ్డును ఆయన పరిశీలించారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపాలిటీ డిఇ ఐసయ్య, వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

# గీతాంజలి విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి-మర్రిపూడి

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్‌టిఎస్ఒ) విజయవాడ వారు నిర్వహించి టాలెంట్ టెస్టులో మర్రిపూడి గీతాంజలి స్కూల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 2,3,4,5 ర్యాంకులు సాధించినట్లు స్కూల్ సెక్రటరీ, మరియు కరస్పాండెంట్ కె. భాగ్యలక్ష్మి తెలిపారు. తమ విద్యార్థులు ఎం. భానుశంకర్ 2వ ర్యాంకు, పి. నందిత 3వ ర్యాంక్, సింధు 4వ ర్యాంక్, లిలతకుమార్ 5వ ర్యాంక్ సాధించినట్లు ఆయన తెలిపారు. మరో 10 మంది కన్సోలేషన్స్ బహుమతులు, 57 మంది మెరిట్ సర్టిఫికెట్లు సాధించినట్లు భాగ్యలక్ష్మి తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె. భాగ్యలక్ష్మి, డైరెక్టర్లు ఆర్. దుర్గాప్రసాద్, కె. ప్రజ్వల, ప్రిన్సిపల్ రామాంజనేయులు బుధవారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ కె. భాగ్యలక్ష్మి

# విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విడుదల చేసిన డిగ్రీ ఫలితాలలో స్థానిక విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. బిఎస్‌సి విభాగంలో సోమా సునీత 520 మార్కులు, కాటేపల్లి కోమల్‌దీప్ 482 ,బిజడ్‌సి విభాగంలో తన్నీరు మేఘన 575 మార్కులు సాధించారు. బికాం విభాగంలో ఆరెతోటి రేవతి 545, గోనుగుంట విఘ్నేశ్వరి 475, బత్తుల అలేఖ్య 464 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరక్టర్ నాగెళ్ళ శ్రీనివాసరావు, సిబ్బంది అభినందించారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం

# బిజెపి విధానాలను ప్రతిఘటించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

**ప్రజాశక్తి -కొండపి**

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజలంతా ఉద్యమాల్లోకి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక, నిరంకుశ, మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 14 నుంచి 30 వరకూ దేశవ్యాప్తంగా ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ దేశ అభివద్ధిలోనూ, ప్రజా సంక్షేమంలోనూ, దేశ ఆర్థిక వ్యవస్థను సజావుగా సాగేందుకు దోహదపడ్డాయని తెలిపారు. ఇవన్నీ కార్పొరేట్ల పరమైతే ప్రజల జీవితాలు అంధకారమయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాలను పక్కదారి పట్టించేందుకు ప్రజల మధ్య మత ఉన్మాద చిచ్చు పెడుతుందని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి కెజి. మస్తాన్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మోడీ ప్రభుత్వ దుర్మార్గ విధానాలను కరపత్రాల ద్వారా వివరించ నున్నట్లు తెలిపారు. ఈ నెల 29న కొండపిలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రచారభేరికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, మండల కమిటీ సభ్యులు అంగలకుర్తి బ్రహ్మయ్య, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, మల్లెల కొండయ్య, కాలే మల్లికార్జునరావు, అంగలకుర్తి సూరిబాబు, పారాబత్తిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. **కంభంరూరల్ :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రచారభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ప్రచార భేరిని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కందులాపురం సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారభేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు తోట తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజల త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అదానీ,అంబానీ లకు అడ్డగోలుగా కట్ట బెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి. దానం ఎంఎస్. బేగ్,ఎం. వెంకట్ పాల్గొన్నారు. **ముండ్లమూరు:** మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగసంస్థలను అదాని, అంబానీకి మోడీ ప్రభుత్వం కట్టబెడుతుందని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బోడపాటి హనుమంతరావు, వ్యసాయ కార్మిక సంఘం నాయకులు గంగినేని సత్యం, నన్నం రామాంజనేయులు పాల్గొన్నారు.

కొండపిలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ముండ్లమూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## రైతు భరోసా కేంద్రాల్లో పరిశీలన

**ప్రజాశక్తి- జరుగుమల్లి**

మండల పరిధిలోని జరుగుమల్లి పశు వైద్యశాల, రైతు భరోసా కేంద్రం, వావిలేటిపాడు రైతు భరోసా కేంద్రాలను పశు సంవర్ధక శాఖ జెడి బేబిరాణి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ద్వారా పాడి రైతులకు అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. ఆర్‌బికెలలో ఏర్పాటు చేసిన అమూల్ పాల సేకరణ కేంద్రాలలో పాలు పోసిన రైతులకు ఆదాయం పెరిగినట్లు తెలిపారు. వేసవిలో పశుసంరక్షణ, వాటికి వచ్చే వ్యాధుల నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ అరుణ, పశువైద్య సహాయకులు అశోక్,వెంకట్రావు, వనజకుమారి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే స్వామి

**శింగరాయకొండ :** శింగరాయకొండ మండలం సోమరాజు పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఫకీర్ పాలెంలో మంగళవారం రాత్రి టిడిపి యువత ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి కార్యనిర్వహక రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరిలో,,

**కనిగిరి :** రంజాన్ మాసం సందర్భంగా కనిగిరి పట్టణంలోని ముస్లింలకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైసిపి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబుల్‌కు అభినందనలు

**పొన్నలూరు :** మండల పరిధిలోని శింగరభట్లపాలెం గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా పని చేస్తున్న గిరిజ విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కరపరిచారు. అందులో భాగంగా ఎస్‌పి మల్లిక గర్గ్ గిరిజను బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. గిరిజ సచివాలయ పరిధిలో గ్రామస్తుల సహాయంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించింది. నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి వారు నంబరు ప్లేటు ఏర్పాటు చేసుకొనేలా చర్యలు తీసుకున్నారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ప్రవేశించినప్పుడు వారి గురించి సమాచారం తెలుసుకొని వారిపై నిఘా పెట్టేంది. కనపడకుండా పోయిన వ్యక్తుల సమాచారం సేకరించడం, మిస్సింగ్ మొబైల్స్ కనుగొనడం తదితర అంశాల్లో గిరిజ అత్యంత ప్రతిభ ప్రతిభ చూపింది.

## పేదల సంక్షేమమే ధ్యేయం

**టంగుటూరు :** పేదల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు, వైసిపి గ్రామ కన్వీనర్ ఉప్పలపాటి సుబ్బరాజు తెలిపారు. మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి యజమానుల ఆమోదం మేరకు జగన్ స్టిక్కర్లను ఇంటి గోడలకు అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కసుకుర్తి కోటేశ్వరరావు, వైసిపి నాయకులు మర్రి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి నాగరాజు, రాజు వేణురెడ్డి, చెంచురామరాజు పాల్గొన్నారు. **కనిగిరి :** 20వార్డు కౌన్సిలర్ దీప కృష్ణ ఆధ్వర్యంలో మానమ్మకం జగనన్నే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కామిశెట్టి కృష్ణ, కంటు గురవయ్య, బొట్టు శ్రీను, ముత్యాల ప్రతాప్,షేక్ నాయబ్‌రసూల్, మునీర్, కనకాచారి, సయ్యద్‌బాజీ, వాలంటీర్లు పాల్గొన్నారు. **మర్రిపూడి :** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైసిపి మండల నాయకుడు మొల్లల శివరామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మర్రిపూడి, కాకర్ల గ్రామాలలో జెపిఎస్ కన్వీనర్ పూనూరి సంజీవరెడ్డి, కాకర్ల గ్రామ వైసిపి కన్వీనర్ మొల్లల రామిరెడ్డి ఆధ్వర్యంలో మా భవిష్యత్ నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరె రాఘవరెడ్డి, మొల్లల వెంగళరెడ్డి, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అందరి ఆమోదంతో సమస్య పరిష్కారం : మంత్రి

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం ఇజ్రాయిల్‌పేటలో ఆర్చి నిర్మాణ విషయంలో చలరేగిన వివాదానికి తెరదించినట్లు మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో ఇరువర్గాల వారితో కలిసి బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ఇరు పక్షాల వారితో మాట్లాడి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొందరు ఆర్చి నిర్మాణ విషయంలో కూడా రాజకీయం చేయాలని చూడటం సిగ్గుచేటు అని అన్నారు. యర్రగొండపాలెంలో కులాల మధ్య, వర్గాల మధ్య వివాదాలు ఎప్పుడూ లేవన్నారు. కావాలనే కొందరు ఇటువంటి వివాదం లేపి లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. ఇరువర్గాల ఆమోదంతో గతంలో ఆర్చి నిర్మాణ స్థలం ఎలా ఉందో అలాగే ఉంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇది ఇరువర్గాల అంగీకారంతో తీసుకున్న నిర్ణయం అన్నారు. ఈ సమావేశంలో దర్శి డిఎస్‌పి నారాయణస్వామి రెడ్డి, యర్రగొండపాలెం సిఐ మారుతీకృష్ణ, ఎస్ఐ కోటయ్య, తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ఎఎంసి మాజీ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు సన్నెపోగు విజయకుమార్, ఎన్‌జిఒ యూనిట్ తాలూకా అధ్యక్షుడు చేదూరి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సురేష్

## విద్యార్థుల 'ప్రతిభ'

**ఒంగోలు :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విడుదల చేసి డిగ్రీ మూడో సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో శ్రీప్రతిభ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బిఎస్‌సి విభాగంలో దాసరి రమ్య 400/380 మార్కులు, వేటగిరి అరతి 200/ 368 సాధించారు. ఫిజిక్స్, మాథ్స్ సబెక్టుల్లో 100/100 మార్కులు సాధించడం విశేషం. ధనేకుల కావ్య మాథ్స్‌లో 100, కంప్యూటర్స్‌లో 83మార్కులు సాధించింది. గద్దె లక్ష్మి శ్రీహర్షిణి మాథ్స్‌లో 95,ఫిజిక్స్‌లో 90 మార్కులతో మొత్తం 366 మార్కులు సాధించింది. బయోటెక్నాలజీలో బండి కష్ణవేణి 450/383 మార్కులు సాధించింది. బికాం విభాగంలో పులిచర్ల వరలక్ష్మి 86.57 శాతం , కాకి స్వర్ణలత 85.71 శాతం, మూలె మమత 83.43 శాతం మార్కు లతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజ నేయులు, సిఇఒ జయప్రకాశ్ నారాయణ్ అభినందించారు..

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**కొనకనమిట్ల:** మండల పరిధిలోని నాగంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎస్‌కె.డాంగే షరీఫ్, ఎంపిటిసి కోండ్రు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి తాతిరెడ్డి పెద్దవెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పేరం తిరుపతమ్మ, చిలుకూరి సుధాకర్, విద్యాకమిటీ ఛైర్మన్ వెలుగొండ రాయుడు పాల్గొన్నారు.

## ఏర్పాట్లు పరిశీలన

**యర్రగొండపాలెం :** యర్రగొండపాలెంలో ఈనెల 21న మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. అందులో భాగంగా రాళ్లవాగు అవతల సభ కోసం కేటాయించిన స్థలాన్ని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డోలా వీరాంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు బుధవారం పరిశీలించారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర, శనగా నారాయణరెడ్డి, చేకూరి సుబ్బయ్య, కాకర్ల కోటయ్య, ఆంజనేయులు, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఈవ్‌టీజింగ్‌ను అరికట్టాలని వినతి

**ప్రజాశక్తి-టంగుటూరు**

ఈవ్ టీజింగ్‌ను అరికట్టాలని పలువురు మహిళలు ఎస్‌పి మల్లిక గర్గ్‌కు విజ్ఞప్తి చేశారు. టంగు టూరుకు విచ్చేసిన ఎస్‌పిని పలువురు మహిళలు బుధవారం కలిసి ఈవ్ టీజింగ్‌ను అరికట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ బస్ స్టాప్ సెంటర్ లోని జగ్జీవన్‌రామ్, ఎన్‌టిఆర్ విగ్రహాల వద్ద ఉండే ఆటో డ్రైవర్లు మహిళలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులను ఈవ్ టీజింగ్ చేస్తున్నట్లు తెలిపారు. బస్సుల కోసం వేచి ఉండే మహిళలను ఆటో ఎక్కాలని పిలుస్తూ అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పోలీసు నిఘాను పెంచి ఆటోలు బస్‌స్టాప్‌ల వద్ద నిలుప కుండా చేసి ఈవ్‌టీజింగ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, వార్డు సభ్యులు కామని వెంకట్రావు పంచాయతీ పరిధిలోని పలు కాలనీలలో పందులు, కుక్కల బెడద అధికంగా ఉందని, అనేక సార్లు పందుల పెంపకం దారులను హెచ్చరించినా ఫలితం లేదన్నారు. పందులు, కుక్కల బెడదను నివారించేందుకు పంచాయతీ పాలకవర్గానికి పోలీసులు సహకరించేలా తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

ఎస్‌పికి సమస్య వివరిస్తున్న మహిళలు

## ఉపాధి పనులు పరిశీలన

**హనుమంతునిపాడు :** ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో టెంటు, పట్టలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఉమ్మనపల్లి, చిన్న ఉమ్మనపల్లి, ఉసుల్లపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మేట్లు కొదమల ప్రసాద్, కె.ఇర్మియా, గాలం రామాంజనేయులు, పొదిలి అచ్చమ్మ, కె.కుమార్‌రెడ్డి, వెలుగొండరెడ్డి, కుమ్మరి రమణయ్య, తెల్లగడ్డల మహాలక్ష్మి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం

**ప్రజాశక్తి-చీరాల**

జన జీవితాన్ని వీడకుండా ప్రజా సమస్యలపై పోరు ఆపకుండా ఉద్యమమే ఊపిరిగా, ఆశయ సాధనే లక్ష్యంగా ప్రజా జీవనాన్ని సాధించిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమాల నిప్పు కణిక సర్దార్ గౌతు లచ్చన్న అని బీసీసేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అయిదో వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, నరసింహారావు దంపతులు అన్నారు. బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి సందర్భంగా బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు సూరగాని లక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఉన్న గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల లు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గౌతు లచ్చన్న.. గాంధీజీ పిలుపును అందుకొని స్వాతంత్ర్య సంగ్రామంలో తన ఇరవై ఒకటో ఏటనే అడుగు పెట్టారని అన్నారు. సుమారు 35 ఏళ్లపాటు నిరంతరాయం గా చట్టసభలకు ఎన్నికై నీతి నిజాయితీగా నిలువుటద్దంగా ప్రజా సమస్యలపై పోరాడిన మహనీయుడని కొనియాడా రు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. వారు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ఆ దిశగా ఆయన జీవించాలని అన్నారు. అదేవిధంగా బీసీ నాయకుడు హోదాలో కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనను జాతీయ నాయకుడుగా గుర్తించి వర్ధంతి జయంతిలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. నేటితరం రాజకీయ నాయకులు యువత అందరూ ఆయన ఆదర్శాలను తీసుకొని ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ కుల జనగణను జరపాలని కోరుతున్నప్పటికీ జరపకుండా కాలయాపన చేస్తోందని, అది జరిపినప్పుడే బీసీలు శాతం తెలుస్తుందని, తద్వారా రాజకీయంగా అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నాదుల ధనుంజయుడు, ఆర్‌విఎన్ మల్లేశ్వరరావు, ఉయ్యూరు భరత్ కుమార్, తులుగు భాస్కర్, బాసి శ్రీకాంత్, నిమ్మ ఆనంద్, సారిక నారాయణరావు, సూరగాని హనుమంతరావు, ముంత సురేష్ గౌడ్, సూరగాని పిచ్చయ్య, సరగడ రామమూర్తి, బొమ్మిడి శివ నాగరాజు, సూరగాని వసంత రావు, ఉప్పాల సాంబశివ రావు, బాణావత్ తులసి, కాసాని రాము తదితరులు పాల్గొన్నారు.

బాపట్లలో గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

గౌతు లచ్చన్న కు నివాళులు అర్పిస్తున్న బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి నరసింహారావు దంపతులు

**బాపట్ల:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న 17వ వర్ధంతి సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్లో గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పించారు. బుధవారం లచ్చన్న జయంతి సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో సామాన్య కుటుంబంలో జన్మించిన గౌతు లచ్చన్న స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, మరీదు వెంకటేశ్వర్లు, ఇనగంటిగాంధీ, యోనా, బాల కోటేశ్వరావు, తిరుపతిరావు, శ్రీను, సలగల రాజశేఖర్‌బాబు, మానం విజేత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను సన్మానిస్తున్న ముస్లిం పెద్దలు

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-అద్దంకి**

అద్దంకి పట్టణంలోని 17వ వార్డులో మంగళవారం రాత్రి టిడిపి నేత షేక్ మదీనా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, ముస్లిం మతపెద్దలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిములకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. హిందూ–ముస్లింల ఐక్యతకు, మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి

**ప్రజాశక్తి-చీరాల**

అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారి వి రామకృష్ణ

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చీరాల అగ్నిమాపక కేంద్రం అధికారి వి రామకృష్ణ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగం గా బుధవారం పట్టణంలోని ఏరియా వైద్యశాలలో సూపరింటెండెంట్ శేషుకుమార్ పర్యవేక్షణలో అగ్నిమాపక నివారణ అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా హాస్పిటల్లో అగ్ని ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని ఏ విధంగా నివారించవచ్చునో పలు డెమో కార్యక్రమాలను నిర్వహిస్తూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎల్పిజి వాడకం, గ్యాస్ వలన జరిగే అగ్ని ప్రమాదాల మీద ఎలక్ట్రికల్ అగ్ని ప్రమాదాలపై డెమో నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యలో సంపూర్ణత సాధిస్తేనే విజయం

**ప్రజాశక్తి-మార్కాపురం**

స్నాతకోన్నత డిగ్రీలు చదివి విద్యలో సంపూర్ణత పట్టు సాధిస్తేనే విజయాలు సుసాధ్యమవుతాయని ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పిజి అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య జి.సోమశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు స్నాతకోన్నత విద్యపై అవగాహన కోసం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆచార్య సోమశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ పిజి కోర్సులు, వాటి ప్రయోజనాలు, అడ్మిషన్ పొందేందుకు అనుసరించాల్సిన విధానాల గురించి సమగ్ర అవగాహన కల్పించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ విద్యలో సాధికారత సాధించాలంటే విశ్వవిద్యాలయాల్లో చదవాల్సిందేనని పలు ప్రమాణాలతో వివరించారు. గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, వేమన మహిళా డిగ్రీ కళాశాల లెక్చరర్ ఝాన్సీ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు తప్పకుండా పిజిలు చేయాల్సిన ఆవవశ్యకతను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్‌కుమార్ నిర్వహణ సారథ్యంలో జరిగిన ఈ ప్రత్యేక అవగాహన సదస్సులో సీనియర్ అధ్యాపకులు జె.రాము, జి.రంగయ్య, ఓ ఏడుకొండలు, ఎం విజయరాఘవేంద్ర, పి బాబు, గౌతమి, వేమన, శ్రీసాధన డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రామకృష్ణ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ మోపిదేవి

## రామకృష్ణకు ఎంపీ ఘన నివాళి

**ప్రజాశక్తి-రేపల్లె:** రేపల్లె పురపాలక సంఘం, 14వ వార్డు కౌన్సిలర్ అన్నే రామకృష్ణ దుండగుల దాడిలో మృతి చెందడం విచారకరమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. బుధవారం రామకృష్ణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ మేరకు రామకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయనతో పాటు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు పురపాక సంఘ వైస్ ఛైర్మన్ ప్రశాంత్‌కుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ చదువు అవసరం: ఉడుముల

**ప్రజాశక్తి-పొదిలి**

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరికీ చదువు ఎంతో అవసరమని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభు త్వ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ నెల 12న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కార్యక్రమం సందర్భంగా స్థానిక పాఠశాలలో పూర్వ విద్యార్థి, విశ్రాంత ఉపాధ్యాయురాలు దోర్నాల వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్మించి ప్రారంభించిన సరస్వతీ దేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులతో కలిసి ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మర్రిపూడి ఎంఇఓ ఇవి రంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాడు–నేడు పథకంతో స్కూళ్లను దేవాలయాలుగా మార్చారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయురాలు వరలక్ష్మమ్మను పలువురు అభినందించారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన 1978–79 పూర్వ విద్యార్థులు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శ్రీకాంత్, పెయింట్ దుకాణం యజమాని పివి కొండారెడ్డిలను సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డిని పాఠశాల సిబ్బంది, పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎంఇఓ ఎం శ్రీనివాసరెడ్డి, కొనకనమిట్ల ఎంపిపి, జడ్‌పిటిసి మోరబోయిన మురళీకృష్ణ, అక్కిదాసరి ఏడుకొండలు, కెకెమిట్ల మండల వైసిపి కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, రత్నం, మంగాపురం సర్పంచ్ బేతా ప్రకాశ్‌రెడ్డి, సిఆర్‌పి కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ప్రారంభం

**ప్రజాశక్తి-రేపల్లె**

బయో మైనింగ్ ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ విజయ సారథి

డంప్ యార్డులోని చెత్తను బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా తొలగించే యంత్రాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ బి విజయ సారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1957లో ఆనాటి పాలకులు 1.6 ఎకరాలలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధునాతన పద్ధతిలో యంత్రాలను అమర్చి బయోమైనింగ్ ద్వారా చెత్తను తొలగించే పనులను ప్రారంభించామని పేర్కొన్నారు. డంపు యార్డులో పేరుకుపోయిన టన్నుల కొలది చెత్తను 3 మాసాల్లో తొలగించనున్నట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి ఉన్నారని తెలిపారు. చెత్తలోని వ్యర్థాలను విడివిడిగా చేయడంతో పాటు బయోమైనింగ్ ఎరువును తయారు చేస్తుందని చెప్పారు. బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా చెత్తను వివిధ దశల్లో శుద్ధి చేయడం వల్ల పెద్ద ప్లాస్టిక్ సంచులు, సీసాలు, కర్రలు, దుస్తులు, బ్యాగులు, ఇతర వ్యర్థాలు వేరువేరుగా బయటకు వస్తాయన్నారు. ప్లాస్టిక్కు సంబంధించిన వ్యర్థాలను పైపుల పరిశ్రమలకు తరలిస్తారు. ఇటుకలు, కంకర రాళ్లు వంటి వ్యర్థాలను రహదార్ల గుంతలను పూడ్చటానికి ఉపయోగిస్తారు. మిగిలిన మట్టిని జల్లెడ పట్టి ఎరువు తయారు చేసేందుకు వినియోగిస్తారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగ, వైస్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్, తూనుకుంట్ల విశ్వనాథ గుప్తా, కట్టా సుబ్బారావు తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మనో వికాస కేంద్రానికి సరుకులు అందిస్తున్న షేక్ దరియా సాహెబ్

## వాకర్స్ అసోసియేషన్ చేయూత

**ప్రజాశక్తి-చీరాల:** వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశాయిపేట అనాథ శరణాలయం కమిటీ మెంబర్ షేక్ దరియా సాహెబ్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని చైతన్య మనోవికాస మానసిక దివ్యాంగుల కేంద్రం అవసరాల నిమిత్తం ఆయన బియ్యం, నిత్యవసర సరుకులను బుధ వారం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ అసోసియేష న్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా మనోవికాస కేంద్రానికి చేయూతని అందించామని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు అమర వీరాంజనేయు లు, పోలుదాసు రామకృష్ణ, డివి సురేష్, చారుగుళ్ల ప్రసాద్, గుర్రం బదిరి, ఎంఎస్, మధుసూదన్‌రావు, డేగల తిరుపతి రావు, పూర్ణచంద్రరావు, సుభాషిణి, వాకర్స్ పోస్టల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

స్వాగతం... సుస్వాగతం....
కాబోయే CM చంద్రన్న
తెలుగుదేశం పార్టీ
జాతీయ అధ్యక్షులు,
మాజీ ముఖ్యమంత్రి
గౌ॥ నారా చంద్రబాబునాయుడు
గారికి జన్మదిన శుభాకాంక్షలు...
'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'
కార్యక్రమంలో భాగంగా
మార్కాపురం పట్టణానికి
నేడు విచ్చేయుచున్న
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి
స్వాగతం... సుస్వాగతం...
బొగ్గు శేఖరరెడ్డి (బోడపాడు)
తెలుగు యువత మండల అధ్యక్షులు,
మార్కాపురం.

స్వాగతం... సుస్వాగతం...
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,
మాజీ ముఖ్యమంత్రి
గౌ॥ నారా చంద్రబాబునాయుడు గారికి
జన్మదిన శుభాకాంక్షలు...
'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా
మార్కాపురం పట్టణానికి నేడు విచ్చేయుచున్న
మా చంద్రన్న కు స్వాగతం... సుస్వాగతం...
Happy Birthday
to the Legendary
CBN Sir..
కామసాని రామిరెడ్డి
తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి,
నాగరాజుకుంట
మూరబోయిన బాబురావు,
టిడిపి మండల కన్వీనర్
జవ్వాజి బాషాపతినాయుడు
మండల టిడిపి నాయకులు
గార్లదిన్నె
కుందురు కాశిరెడ్డి
మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్
వెలుగొండ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, గార్లదిన్నె
చిరుగూరి ప్రభాకరరావు
మాజీ ఉపసర్పంచి,
గనివెనపాడు
రాచకొండ రమణయ్య,
టిడిపి నాయకులు,
గనివెనపాడు
కోడె గురవయ్య,
టిడిపి నాయకులు,
మర్రిపాలెం
బరిగె బాలయ్య,
టిడిపి మండల నాయకులు,
చిన్నారికట్ల
బయ్యా నాగేశ్వరరావు
తెలుగు యువత పార్లమెంటరీ కమిటీ సభ్యులు,
అంబాపురం
కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

చంద్రోదయం
సమాజ శ్రేయస్సు ఆయన ధ్యేయం..సాంకేతిక అభివృద్ధి ఆయన లక్ష్యం..
రాష్ట్ర ప్రగతిసాధన ఆయన అభిమతం...రాజకీయచైతన్యం ఆయన ఆయుధం...
తెలుగుప్రజల ఆత్మీయ బంధువు..తెలుగుదేశం పార్టీ జాతీయ రథసారథి..
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గౌ.శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు..
ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా నేడు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న
శుభవేళ హృదయ పూర్వక శుభాకాంక్షలు..
Happy Birthday to
Our Visionary Leader...
CBN Sir
కోడూరి ఎస్తేరమ్మ
సర్పంచ్,చతుకుపాడు
జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా...